క్లుప్తంగా

నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు



మాట్లాడుతున్న ఆర్‌వో హుస్సేన్ సాహెబ్

కంచరపాలెం: నామినేషన్లు ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుందని పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్‌వో) హుస్సేన్ సాహెబ్ పేర్కొన్నారు. అక్కయ్యపాలెం షాదీఖానాలో మంగళవారం సాయంత్రం జరిగిన రాజకీయ పార్టీల నాయకులు, సెక్టార్ అధికారులు, బీఎల్‌వోలు ఎన్నికల సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు గురువారం నుంచి 23 వరకు నామినేషన్ పత్రాలు జ్ఞానాపురం జోన్ -5 పశ్చిమ నియోజకవర్గ-24 ఎన్నికల కార్యా లయంలో స్వీకరిస్తామని తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ ప్రక్రియ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ప్రతి ఒక్కరూ నాలుగు సెట్లు వేయవచ్చన్నారు. ఒక అభ్యర్థి రూ10వేలు డిపాజిట్ కట్టాలని, ఎస్సీ, ఎస్టీలకు 50శాతం రాయితీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్నికల ఏఈఆర్‌వోలు గోపాలపట్నం తహసీల్దార్ విజయభాస్కర్, ములగాడ తహసీల్దార్ శ్రీనివాస్ మిశ్రా, జోన్-5 కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, జోన్-8 జోనల్ కమిషనర్ హైమావతి పాల్గొన్నారు.


ఆడారి సతీమణి విస్తృత ప్రచారం



ఆర్‌ఆర్‌వెంకటాపురంలో ప్రచారం చేస్తున్న ఆడారి మాలతి, పేడాడ రమణికుమారి

గోపాలపట్నం: ఆడారి ఆనంద్ గెలిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా మలుస్తారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి ఆడారి మాలతి అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 92వ వార్డు ఆర్‌ఆర్‌వీ పురం, అజంతాపార్క్ ప్రాంతాల్లో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. సంక్షేమ పథకాలు ఏవిధంగా అందుతున్నాయో ఆరా తీశారు. ఇంటింటికి వెళ్లి ముత్తయిదువులకు కుంకుమ బొట్లు పెట్టి ఆడారి ఆనంద్‌కుమార్‌కు ఒకసారి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. తామంతా జగనన్న సంక్షేమ పథకాలు అందుకున్నామని, వైఎస్సార్‌సీపీకే ఓట్లు వేసి గెలిపిస్తామని మహిళలంతా ముక్తకంఠంతో చెప్పడంతో ఆడారి మాలతి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పశ్చిమ ఎన్నికల పరిశీలకురాలు పేడాడ రమణి కుమారి, వార్డు అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివాసరావు, అప్పలస్వామి నాయుడు, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జ్ గేదెల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలి



దళిత రత్న మాటూరి చిన్నారావుకు అంబేడ్కర్ విగ్రహం బహూకరిస్తున్న ప్రసాద్

సింథియా : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా యువత నడవాలని దళిత రత్న మాటూరి చిన్నారావు అన్నారు. ఈ మేరకు అంబేడ్కర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా మంగళవారం అంబేడ్కర్ విగ్రహాన్ని పెద్దాడ ప్రసాద్.. మాటూరి చిన్నారావుకు బహూకరించారు.

అప్పన్న నిత్యకల్యాణం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి మంగళవారం నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను కల్యాణ మండపం లోని వేదికపై అధిష్టంపజేశారు.

నాయీ బ్రాహ్మణులకు అండగా ఉంటాం



నాయీబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్



కార్యక్రమంలో పాల్గొన్న నాయీ బ్రాహ్మణుల సంఘ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

- తోకలు కత్తిరిస్తానన్న చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పండి
- వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్
- నాయీ బ్రాహ్మణులతో ఆత్మీయ సమావేశం

గోపాలపట్నం: నాయీ బ్రాహ్మణులకు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అండగా నిలబడ్డారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. ఈ మేరకు గోపాలపట్నం కుమారి కల్యాణ మండపంలో విశాఖపట్నం నాయీ బ్రాహ్మణుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని 52, 56, 57, 89, 90, 91,92 వార్డులకు చెందిన నాయీ బ్రాహ్మణుల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబును కలవడానికి ప్రయత్నించిన నాయీ బ్రాహ్మణులకు తోకలు కత్తిరిస్తానని హెచ్చరించిన ఘటన ఎవరూ మర్చిపోలేదన్నారు. చంద్రబాబుకు పేదలంటే చిన్నచూపు అన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను అక్కున చేర్చుకున్నారన్నారు. అన్ని సామాజిక వర్గాలకూ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి తగిన గౌరవాన్ని ఇచ్చి ఆత్మస్థైర్యాన్ని నింపారన్నారు. ప్రతీ ఇంటికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా సంక్షేమ పాలన అందించారన్నారు. మళ్లీ మన ప్రభుత్వమే వస్తుందని జోస్యం పలికారు. ఎన్నికలు తరువాత నాయీబ్రహ్మణుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఆడారి ఆనంద్ హామీ ఇచ్చారు. పశ్చిమ ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పశ్చిమ నియోజకవర్గాన్ని రూ.263 కోట్లతో అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రధానంగా విద్యావైద్యానికి పెద్దపీట వేశారన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, ఎన్నికల పరిశీలకురాలు పేడాడ రమణి కుమారి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు అప్పలస్వామి నాయుడు, అయితంశెట్టి రేణుకా గోపాల కృష్ణ, నాయీబ్రాహ్మణ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పెంటారావు, ఉపాధ్యక్షుడు అప్పలరాజు, విశాఖ నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సుబ్బారావు పాల్గొన్నారు.

జగన్ జనబలం ముందు కూటమి ఆటలు సాగవు



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న రమాకుమారి



కార్యక్రమంలో పాల్గొన్న మల్కాపురం ప్రాంత వాసులు

- జగనన్నను సీఎంను చేయాలని జనం డిసైడ్ అయ్యారు
- మల్కాపురంవాసులతో రమాకుమారి ఆత్మీయ సమావేశం

మల్కాపురం : పేదరికం లేని రాష్ట్రాన్ని చూడాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, అందుకే ఆయన విప్లవాత్మక పాలన అందించారని యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్, విశాఖ పశ్చిమ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి పిల్లా రమాకుమారి అన్నారు. జీవీఎంసీ 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ ఆధ్వర్యంలో వార్డు పరిధిలోని మల్కాపురం ప్రాంత వాసుల తో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించా రు. మల్కాపురం, మరిడిమాంబ కల్యాణమండపం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె అతిథిగా పాల్గొ ని మాట్లాడుతూ జగన్ అనే శక్తిని తట్టుకోలేక టీడీపీ, జనసేన, బీజేపీ జతకట్టాయని, ఎవరు ఎన్ని విధాలు గా ప్రయత్నించినా జగనన్న జలబలం ముందు వారికి ఎదురు దెబ్బ తప్పదని హెచ్చరించారు. ఇలాంటి ఎన్ని కూటములు జత కట్టినా అధికారంలోకి వచ్చేది మాత్రం జగన్‌మోహన్‌రెడ్డేనని స్పష్టం చేశారు. జనం మనిషి జగన్ అని ప్రజలు ఎప్పుడే డిసైడ్ చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను భారీ మోజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ, వార్డు పార్టీ అధ్యక్షుడు జీ.వీ.ఎస్.ఎన్.రాజు (కేబుల్ వాసు), దాడి సత్యనారాయణ, ఎస్.వి. రమణయాదవ్, కొల్లి నూకరెడ్డి, బూస అప్పలరెడ్డి, సన్నియాదవ్ పాల్గొన్నారు.

అడుగడుగునా నీరాజనం



శ్రీధర్, బీఎస్.కృష్ణకు హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళ

విశాఖ విద్య: పశ్చిమ నియోజకవర్గం 52వ వార్డు శాంతినగర్‌లో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.కృష్ణ (అల్ఫాకృష్ణ) మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించగా, కాలనీల్లో అడుగడుగునా ప్రజలు వారికి నీరాజనాలు పలికారు. ప్రచారంలో వార్డు పరిధిలోని పలు కాలనీల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి మద్దతు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వెంట నడువగా, వారు ఇంటింటికీ తిరిగి ఓటు అభ్యర్థించారు. 'వైఎస్సార్ సీపీ గెలవాలని, మళ్లీ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని మహిళలు హారతులు ఇచ్చి ఆశీర్వదించారు'. నేనున్నానంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే ఆడారి ఆనంద్ కుమార్, అందుబాటులో ఉంటే బొత్స ఝాన్సీలను తప్పకుండా గెలిపిస్తామంటూ మహిళలు బాహాటంగానే చెప్పారు. డిప్యూటీ మేయర్ శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్. కృష్ణ మాట్లాడుతూ ఐదేళ్ల పదవీకాలంలో ఏనాడూ కనిపించని టీడీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఎన్నికల్లో ఓట్లు కోసమని ప్రజలు మభ్యపెట్టేందుకు మళ్లీ ఇంటింటికీ వస్తున్నారని, వారి మాటలు ఏమాత్రం నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో 52వ వార్డు పార్టీ నాయకుడు జియ్యాని మారుతీ తదితరులు పాల్గొన్నారు.

ముత్యమాంబ జాతరకు సిద్ధం



కంచరపాలెం: కంచరపాలెం ముత్యమాంబ అమ్మవారి వార్షిక నవరాత్రి జాతర మహోత్సవాల పోస్టర్‌ను గ్రామాభ్యుదయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దాడి సూర్య అప్పారావు, మళ్ల శంకరరావులు ఆవిష్కరించారు. బుధవారం ముత్యమాంబ తొలేళ్ల జాతర ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఘటాల ఊరేగింపు, పుట్టబంగారం ఆలయం వద్ద పూజాధికాలు జరపనున్నారు. గురువారం ప్రధాన జాతర నిర్వహిస్తామని, ఈనెల 25ను అమ్మవారి మారువారం జాతర, అన్నదానం నిర్వహించనున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు. కార్యక్రమంలో భీశెట్టి శ్రీనివాసరావు, శరకం శ్రీనివాసరావు, పొలమరశెట్టి ఉమారమేష్, దాడి వెంకటరావు, కాళ్ల శ్రీనివాసరావు, పెంటకోట నర్సింగరావు, పాలక వర్గ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని పూజలు



పూజల్లో పాల్గొన్న బోర్డు డైరెక్టర్లు, చైర్మన్

మల్కాపురం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ జింక్ ఆంజేయస్వామి ఆలయంలో మంగళవారం పార్టీ నేతలు పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కు విజయం చేకూర్చాలని స్వామిని మొక్కుకున్నారు. జింక్ ఆంజనేయ స్వామి ఆలయ ట్రస్టీ బూస వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో ఆంజనేయస్వామికి సింధూరం, తమలపాకులతో అభిషేకాలను చేశారు. అనంతరం 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీతో పాటు పార్టీ అభ్యర్థులంతా విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గంట్యాట కృష్ణమూర్తితో పాటు ట్రస్ట్ బోర్డు ప్రదినిధులు,నాయకులు పాల్గొన్నారు.

ఐక్యతకు చిహ్నం యాదవులు



మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్



కార్యక్రమానికి హాజరైన యాదవులు

మల్కాపురం: ఐక్యతకు చిహ్నం యాదవులు అని, వారు మాట ఇస్తే ఎన్ని ఇబ్బందులు వచ్చినా నిలబడతారని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 61వ వార్డు వెంకన్న పాలెంలో యాదవ సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని కల్యాణమండపం వద్ద మంగళవారం ఆత్మీయ సమావేశం జరిగింది. కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతు జిల్లా యాదవుల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారన్నారు. యాదవులకు మేయర్ పదవి, వీఎంఆర్‌డీఏ చైర్మన్, ఎమ్మెల్సీ, అలాగే యాదవ కార్పొరేషన్ ద్వారా పలువురికి పదవులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఎండాడ వద్ద కోట్లాది రూపాయల విలువ చేసే 50 సెంట్లు భూమి (జిల్లా యాదవ సంఘం నిర్మాణం కోరకు) ఇచ్చి పెద్ద మనసు చాటుకున్నారన్నారు. యాదవులంతా జగన్‌కు అండగా నిలిచి వచ్చే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. యాదవులకు ఎల్లప్పుడు తాను అండగా ఉంటానని, దీనిలో ఎటువంటి సదేహం వద్దన్నారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ, వెంకన్నపాలెం మురళీకృష్ణ యాదవ సంఘం పెద్దలు ఉరుకూటి చిన్నారావు, కర్రి దుర్గారావు, నీలాతి సన్యాసిరావు, ఉరుకూటి చిట్టిబాబు పాల్గొన్నారు.

హోరెత్తిన ప్రచారం



61వ వార్డు పరిధిలో జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పిల్లా రమాకుమారి ,కొణతాల సుధ



60వ వార్డులో జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ధనలత తదితరులు



58వ వార్డులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

మల్కాపురం : మంచివాళ్లను ఎన్నుకుంటే మీ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, అదే ఎప్పుడో ఎన్నికల సమయంలో మాత్రమే ముఖం చూపించే వారిని ఎన్నుకుంటే అభివృద్ధి ఎలా సాధ్యమో ప్రజలు గుర్తించాలని యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ ఆధ్వర్యంలో వార్డు పరిధి జనతాకాలనీ వద్ద మంగళవారం డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ చేతగాని వాగ్దానాలు చేయడం మీ ఆనంధ్‌కు చేతకాదని, తను మాట ఇస్తే అది ఎంతటి కష్టమైనా నెరవేర్చి చూపిస్తాడన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంధ్‌కుమార్‌ను మీరంతా ఆశీర్వదించాలని కోరారు. నిత్యం ప్రజల్లో ఉండే నేత కావాలా? ఎన్నికల సమయంలో వచ్చే నాయకుడు కావాలో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. కార్యక్రమంలో వార్డు పార్టీ అధ్యక్షుడు జీ.వీ.ఎస్.ఎన్.రాజు (కేబుల్ వాసు), మూగి సూర్యనారాయణ, సోనూ, ఆడారి అప్పారావు, మధుబాబు, బూస అప్పలరెడ్డి, శంఖరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే 58వ వార్డు ఎదురవానిపాలెం వద్ద వార్డు పార్టీ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్‌రాజు ఆధ్వర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు తోనంగి వెంకటరమణి యాదవ్ తదితరులు పాల్గొని డోర్ డోర్ ప్రచారాన్ని చేశారు. అలాగే 60వ వార్డు ఇందిరాకాలనీ వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన ప్రచార కార్యక్రమంలో కనకమహాలక్ష్మి దేవస్థానం ట్రస్టు బోర్డు డైరెక్టర్ మళ్ల ధనలత, మనోహర్, బిల్డర్ శ్రీను, అంగ వర్మ, భీమ్ తదితరులు పాల్గొన్నారు. 59వ వార్డు నెహ్రూనగర్, హిమచల్ నగర్ ప్రాంతాల్లో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో వార్డు పార్టీ అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ, పెంటారావు, రాజు, సంపత్ పాల్గొన్నారు.

62వ వార్డులో ..

సింథియా: జీవీఎంసీ 62వ వార్డు పరిధి ప్రకాష్‌నగర్‌లో పోలింగ్‌బూత్ నంబర్ 130లో కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బల్ల లక్ష్మణరావు ఆదేశాల మేరకు బూత్ కన్వీనర్ కామేశ్వరరావు, బూత్ సభ్యులు శ్రీనివాసరావు, వెంకటరావు, వాసు, లక్ష్మి , నీలిమ తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పోలింగ్‌బూత్ పరిధిలోని గడపగడపకు వెళ్లి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పోలింగ్ బూత్‌ల సభ్యులు, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యర్థాల తొలగింపు



వ్యర్థాలను తొలగిస్తున్న సిబ్బంది

మల్కాపురం : జీవీఎంసీ 61వ వార్డు జనతాకాలనీ ప్రాంతంలోని పెద్ద కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను ఆ ప్రాంత శానిటరీ సిబ్బంది తొలగించారు. రోజుల తరబడి వ్యర్థాలు పేరుకుపోవడంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు. స్థానికుల ఫిర్యాదుతో శానిటరీ సిబ్బంది స్పందించి వ్యర్థాలను తొలగించారు.

విద్యార్థులకు అభినందనలు

మల్కాపురం : ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మల్కా పురం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమ అభినందించారు. కళాశాల ఆవరణలో మంగళవారం జరిగిన ఈ అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 23 మంది, ప్రథమ సంవత్సరంలో 25 మంది విద్యార్థినులు 90 శాతా నికి మించి మార్కులను సాధించారని వివరించారు. తమ కళాశాలలో చదివిన విద్యార్థినులు ఇంతటి చక్కటి ప్రతిభ చూపడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌పై దాడి హేయమైన చర్య



కార్పొరేటర్‌పై జనసేన నాయకుడి దాడికి నిరసన తెలుపుతున్న 88వ వార్డు టీడీపీ నాయకులు

పెందుర్తి: జీవీఎంసీ 88వ వార్డు టీడీపీ కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడుపై దాడికి పాల్పడిన జనసేన నాయకుడు, పంచకర్ల రమేష్‌బాబు అనుచరుడు గల్ల శ్రీనివాసరావును తక్షణమే ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వార్డు టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. కార్పొరేటర్‌పై దాడిని ఖండిస్తూ మంగళవారం వారు సతివానిపాలెంలో నిరసన తెలిపారు. అనంతరం విలేకరులతో టీడీపీ నాయకులు మాట్లాడుతూ గతంలో కోటనరవకు చెందిన టీడీపీ నాయకుడు ఆళ్ల సన్యాసిరావుపై కూడా జనసేన నాయకుడు గల్ల శ్రీను దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. పొత్తులో ఉన్న పార్టీ నాయకులతో దాడులు చేయించుకునే స్థితిలో టీడీపీ నాయకులు లేరని అన్నారు. తక్షణమే గల్ల శ్రీనును పార్టీ నుంచి సస్పెండ్ చేయకపోతే తాము పొత్తులో ఉన్నా జనసేన అభ్యర్థి రమేష్‌బాబుకు సహకరించబోమని స్పష్టం చేశారు. సమావేశంలో టీడీపీ నేతలు ఒమ్మి సత్తిబాబు, గంతకోరు శివకుమార్, గవర సత్తిబాబు, ఆళ్ల శ్రీకాంత్, కర్రి సన్యాసిరావు, దాసరి శివ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనుపై చర్యలు లేకుంటే తదుపరి కార్యాచరణ

సబ్బవరం: 88వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడును జనసేన నాయకుడు గళ్ల శ్రీను తీవ్రంగా అవమానించడంపై జిల్లా యాదవ సంఘం సభ్యులు ఖండించారు.వెదుళ్ల నరవలోని మొల్లి ముత్యాలనాయుడు నివాసంలో మంగళవారం సాయంత్రం జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు భర్ణికాన సాయినాథరావు అధ్యక్షతన జిల్లా యాదవ సంఘం సమావేశం నిర్వహించారు. సత్తివానిపాలెంలో ఓ శుభ కార్యక్రమానికి హాజరైన ముత్యాలనాయుడుపై శ్రీను అనుచిత వాఖ్యలు చేసి అవమానించడమే కాకుండా వార్డు సెక్రటరీ ఉరుకూటి శ్రీనివాస్‌పై భౌతిక దాడికి దిగి అన్యాయంగా కొట్టారన్నారు.దీనిపై పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినప్పటికీ ఇంతవరకూ ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడంతో సమావేశం నిర్వహించామన్నారు. గల్లా శ్రీనును పార్టీ నుంచి సస్పెండ్ చేసి పొత్తు ధర్మాన్ని పాటించి కార్పొరేటర్ ముత్యాలనాయుడుకు న్యాయం చేయాలని పంచకర్ల రమేష్ బాబును సంఘం పెద్దలు కోరారు. లేని పక్షంలో తమ తదిపరి కార్యాచరణ ప్రకటించాల్సి వస్తుందని హెచ్చరిస్తూ తీర్మానం చేశారు. సమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బందం వెంకటరమణ, పరవాడ మండల టీడీపీ అధ్యక్షుడు వియ్యపు చిన్న,జిల్లా యాదవ సంఘం సెక్రటరీ పల్ల తాతారావు, సీనియర్ నాయుకులు కోరాడ శ్రీనివాసరావు,కోన సోమేశ్వరరావు,పల్ల సన్యాసిరావు,గజ్జి నర్సింగరావు,మొల్లి కనకరాజు,చిన్నారావు,చల్ల అప్పలనాయుడు, అప్పలరాజు,ఈపు సంతోష్,పిల్లల కోటేశ్వరరావు పాల్గొన్నారు

నేడు జగదభిరాముడి కల్యాణం

- శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధం
- రాములోరి పెళ్లికి ప్రత్యేక ఏర్పాట్లు



షిర్డీ సాయి మందిరంలో ఏర్పాటు చేసిన టెంట్లు



దుర్గాపురంలో చలువ పందిళ్లు నిర్మిస్తున్న మహిళలు

విశాఖ విద్య: శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కల్యాణోత్సవాన్ని బుధవారం నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గంలో పలు కాలనీల్లో ఉన్న శ్రీసీతారాముల ఆలయాల్లో ఉత్సవ సందడి కనిపిస్తోంది. లోకానికి ఆదర్శప్రాయుడైన శ్రీసీతారాముడు పెళ్లి వేడుకను కనులారా తిలకిస్తే, ముల్లోకాలను జయించినంత పుణ్యఫలం దక్కుతుందనేది భక్తుల ప్రగాఢనమ్మకం. అందుకనే నియోజకవర్గంలోని అన్నివార్డుల్లో రామాలయాల వద్ద అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించేందుకు అంతా సిద్ధం చేశారు. జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెం శ్రీషిర్డీ సాయి ధ్యానమందిరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవాన్ని ఎంతో వేడుకగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ప్రాంగణమంతా టెంట్లు ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు విల్లా సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కమిటీ కోశాధికారి సుబ్బారావు, సభ్యులు భాస్కరరాజు, రామకృష్ణ, భూలోక్, వెంకటేశ్వరరావు, కిశోర్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. కల్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ రావు తెలిపారు.

ఊరంతా పండగ : జీవీఎంసీ57వ వార్డు దుర్గాపురంలో శ్రీసీతారాముల కల్యాణ వేడుకలో గ్రామస్తులంతా భాగస్వామ్యులవుతున్నారు. దుర్గాపురంలో ఐక్యతను చాటేలా గ్రామప్రజానీకం అంతా పెళ్లిపనుల్లో పాల్గొంటున్నారు. మహిళలు సైతం స్వచ్ఛందంగా తరలివచ్చి, చలువ పందిళ్ల నిర్మాణం చేస్తున్నారు. మా గ్రామ పండుగలా శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహిస్తామని దుర్గాపురం వాసి హేమలత తెలిపారు.

ఆరోగ్యకేంద్రానికి పరికరాల అందజేత



ఆస్పత్రికి అవసరమైన పరికరాలను అందజేస్తున్న అలు ఫ్లోరైడ్ సంస్థ ప్రతినిధులు

మల్కాపురం : అలు ఫ్లోరైడ్ కంపెనీ సీఎస్‌ఆర్ నిధులతో 58వ వార్డు ములగాడ రెడ్డికాలనీలో నిర్మించిన సామాజిక భవనం, బోరుబావిని, అలాగే ములగాడ జాషువాకాలనీకి ఆర్‌వో వాటర్ ప్లాంట్, పట్టణ ఆరోగ్య కేంద్రానికి అవసరమైన పలు పరికరాలను మంగళవారం అందజేశారు. తొలుత సామాజిక భవనాన్ని సంస్థ ఫైనాన్స్ డైరెక్టర్ పురుషోత్తంనాయుడు, సంస్థ పీఆర్‌వో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వీరు మాట్లాడుతూ తమ సంస్థను ఆనుకుని ఉన్న గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సేవాకార్యక్రమాలు చేస్తున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో ములగాడ రెడ్డికాలనీ పెద్దలు ధర్మల వేణుగోపాల్‌రెడ్డి, గురుబిల్లి రామచంద్రరెడ్డి, పట్నాల నారాయణరెడ్డి, పురుషోత్తం, జాషువా కాలనీ పెద్దలు పెద్దాడ రమణ, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు తిలక్ పాల్గొన్నారు.